చిన్నకథ:

'అసమర్థులు'

రచన: శ్రీ పుట్టి శ్రీనివాసులు

"రామన్న! ఒరే రామన్నెక్కడరా, అవసరానికి ఒక్కడు ఉండడు. ఒసేవు సుబ్బన్న, నాకున్న యెక్కడే యెక్కడికాళ్ళాడు" అని ఆతురతతో అడిగాడు వీధిలోనుండి వస్తూనే సుబ్బరామయ్య.

"అన్నగోరు పెట్టిగోంటి కంపారయ్య" అని అన్నది, అక్కడేఉన్న పనిమనిషి సుబ్బమ్మ.

"యేమిటి యిప్పుడే మి పని పాద్దున్నే"

"అదేదో కాపిసాదు మంటయ్యా అది తెమ్మనంపారు"

"నిన్నేమి జేశేడిళారు"

"మరిచి పొయ్యానంటయ్యా"

"సరే నువ్వెళ్ళి మీ అన్నగారి నిట్లా రమ్మను"

"అట్లాగేనయ్యా అదుగో మీపరో డచ్చాడయ్యా" అని అప్పుడే వచ్చిన రామన్ననుజూపి సుబ్బమ్మ లోపలి కెళ్ళింది.

"యేరా పొద్దెంతెక్కిందో చూశావ" అని అన్నాడు అప్పుడే వచ్చిన రామన్నతో సుబ్బరామయ్య

"యేడయ్యా పని తెముళితేనా" అని అన్నాడు రామన్న.

"ఒరేయి పని తొందరగ జూచుగొని వెళ్ళి ఆగుడి కెదురుగా ఉన్నాడే రామయ్యా"

"యేరండి యెంకయ్య మనవడా"

"ఆ యెంకయ్య మనవడే అతని దగ్గర మనగిత్తల ముక్కల పట్టెళ్ళు కిమాస్లు అని ఉన్నవి పట్టుకుగా"

"యేంటండి ఆ శివరాత్రి కట్టు కెళ్ళినయి యింకీలేదా! మీకు తెలవండి యీకండి, యంటె యిచ్చారు తానుగా తెచ్చి యిచ్చాడే మొ, రూవార. రాపు రాము పట్టు కెళ్ళి రంటె యీరుగందు,యాడపడుసుంగాని".

"అట్లా అంటె యెట్లారా! బిళ్ళ కోళ్ళకిచ్చుకోకుండ పుచ్చుకోకుండ జరుగుతుందిరా! మనిసన్న తరువాత ఒకళ్ళదగ్గర కెళ్ళకుండ యెంత పావుగారుకైన జరుగుదు"

"మీ డు మరి సత్తెశాలబోరు అయిన యెటంటోళ్ళ కిచ్చుకోకుండ యేళ్ళదగ్గర తెచ్చుకోవాలా నాడ కాస్తంత తెలవనుకోవలయ్యా"

"యేదోలేరా యీసారికి పోనివ్వు యేదైన యెవ్వరికైన ఒక్కసారి చూస్తామాగాని యెట్ల కాలము చూస్తామ!"

"రామన్న కాఫీ పొట్లం కింత పుచ్చుకొన్నాడురా" అంది శేషమ్మ కరండాలోకి వస్తూ.

"పదణా లుచ్చుకొన్నాడమ్మ యిదిగోనమ్మ పొట్లం" అంటూ కాఫీ పొడి పొట్లం యిచ్చాడు.

"మొన్న మన సుబ్బమ్మ అర్ధ రూపాయికే పట్టుకొచ్చింది చదవం"

"చేడ యెదగిందమ్మ."

"ఒక్కసారే చేడ పెరిగిందా?"

"ఆ సుబ్బిసెటి ఎప్పుడూ ఇంతే తేమ్మా. కంటమండిస్తాడు ఆ ఎంత సంపాదించి నా తిసేదక్కా మెక్కా"

"ఒరేయి ముందు నువ్వెళ్లరా" అని అన్నాడు సుబ్బరామయ్య.

"సరేనయ్యా అమ్మగోరు మా సుబ్బావను కాత్త పెందలకడపండి. పిల్లలెదురు చూత్తరు తిండికి" అని అన్నాడు రామన్న వెళ్తూ.

"నేను పంపుతాలే పోరా" అని అంది శేషమ్మ.

"అబ్బాయేమి జేస్తున్నాడే నాడు గూడ వెళ్ళదూ" అని అన్నాడు సుబ్బరామయ్య.

"స్నానం జేస్తున్నాడు వాడి జేముంది వెళ్ళకుంటె పెళ్తాడు. అయినా వాడెందుకూ యింటిదగ్గర ఉంటే కాపలిసినట్టే మన్నా మాడడూ!"

"ఆ యింటిదగ్గ మనమంతా ఉన్నాముగా, గిత్తలు కొత్తవి. బాట బాగా లేదటగూడ, రయంగుగైన మంచిది రామన్నతోబాటు వెళ్ళి రమ్మను."

"సరే వెళ్ళమను"

"అమ్మా యేమిజేస్తుంది పిల్లకు కాస్త స్నానం అది చేయించి కొత్త బట్టలిచ్చి ముస్తాబై అప్పటిళ్ళకు రడుముకుంటే యెబాగుంటుంది.

"అమ్మా! అమ్మా!" అని కాంతం పరండాలో ఉన్న శేషమ్మను పిలుస్తూంది.

"అదిగో అమ్మాయి యెందుకో పిలుస్తూంది. చూడు" అని చెప్పాడు శేషమ్మతో సుబ్బరామయ్య.

"యేమిటమ్మ" అని కూతురు నడిగింది శేషమ్మ.

"అన్నయ్య రమ్మంటున్నాడే" అని చెప్పింది కాంతం. శేషమ్మ అక్కడినుండి లోపలి కెళ్ళింది.

"అమ్మా కాంతం యీలా రామ్మా" అని వాకిట్లో నుండున్న కూతుర్ని పిలిచాడు సుబ్బరామయ్య.

"యేమిటి నాన్న" అంటూ చేరువకు వచ్చింది కాంతం.

"చూడమ్మ అత్తగారింటికెళ్లిన తరువాత మీ నాన్ననుగుర్తుంచుకుంటావ తల్లీ".

"పో నాన్న! నీవు మరీను".

"మా తల్లి నెత్తిన ఆ అక్షింతలు పడితే నాకు కొంతభారం తగ్గుతుంది" అని అన్నాడు కాంతం తలనిమురుతూ.

"అదేమిట నాన్న" అంది అమాయకంగా కాంతం.

"అది గాదమ్మ ఆడపిల్లలెప్పుడైన ఒకళ్ళింటికి వెళ్ళవలసిన వాళ్లేగదమ్మ. తరుణంలో పెళ్ళిచేయలేకపోతే తండ్రికంతకన్న అవమానముందా! ఆడపిల్లకు యీడులో తగిన వరుణ్ణి జూసి పెళ్ళిచెయ్యడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత తమ్మ" అని అన్నాడు.

"యేమిటి నాన్న, చెల్లమ్మప్పుడే అత్తగారింటి కెళ్లాలని సంబర పడుతున్నట్లుంది." అంటు వచ్చాడు సుబ్బారావు.

"అక్క చూడవే అన్నయ్య" అంటు లోపలికి పరుగెత్తి కెళ్లింది కాంతం.

"నాన్న రామన్న యేడి" అని అడిగాడు సుబ్బారావు

"నువ్వు నువ్వుల పట్టెళ్ళ కోసం పెళ్ళాను. నువ్వుగూడ వెళ్లరా, గిత్తలు లెదురుతి వేమో! బాటగూడ బాగా లేదట."

"సరే" అంటు చావిడి దగ్గర కెళ్ళాడు సుబ్బారావు.

"దొంగోరు యీయేల మనింటి కోరో వస్తారనుకుంటున్నా లేరండి" అని అడిగింది అప్పుడే వచ్చినచాకలి

"అహా నీకు తెలిసింది. నిజంగా నువ్వు మనడుకు రేడియో వేసే" అని అంది కాంతం చాకిని.

"యేదోలే బుల్లెమ్మగోరు" అంది చాకలి.

"పెళ్ళి వారు అమ్మాయిని చూడటానికి వస్తున్నారు" అని చెప్పాడు సుబ్బరామయ్య.

"అయితే బుల్లెమ్మగోరి పదాన్నా నన్నమాట" అని ఆశగా అంది చాకలి.

"ఆ ఆ నువ్వు తయారుగా వుండచ్చమ్మా" అని అంటూవచ్చాడు రామన్న.

"యేర రామన్న యిచ్చాడా అరన్ని" అని అడిగాడు సుబ్బరామయ్య

"యిచ్చండయ్యా చావిటి కెళ్ళి అరన్ని బగేసు కొస్తుండ అబ్బాయి గూడ వస్తుండటగా" అన్నాడు రామన్న.

"ఆ యిద్దరూ వెళ్ళిరండి జాగ్రత్త! పెళ్లి, రెండు మెతుకులతిను. పొద్దు చాల యెక్కింది. వాళ్ళక్కడ బజారులదేరి ఉంటారు. నేనట్లా మనోళ్ల పలుగురికి చెప్పివస్తా పెళ్లి లోపలికి" అని వెళ్లాడు సుబ్బరామయ్య.

"అట్లాగేనయ్యా" అని అన్నాడు రామన్న.

* * *

"సుబ్బరామయ్య! నువ్వు అలా నుండు పని లేదు. నీ మాతురు యేనాడో పెట్టిపుట్టింది గాబట్టి సంచి సంబంధం వచ్చింది. కష్టపడ్డా బుద్ధిమంతుడు చదువుకున్నాడు, కాస్తో కూస్తో ఆస్తికలిగి యీడు, జోడు సరిపోయింది యింక ఆలోచించక సరే అను" అని అన్నాడు వెళ్ళిపెద్ద కోటయ్య.

"వాళ్ళకుగూడ మనం మన అమ్మాయి నచ్చాలగదా కోటయ్య" అని అన్నాడు సుబ్బరామయ్య.

"మాకు అంతా నచ్చినట్లే కోటయ్యబావ" అని చెప్పాడు పెళ్ళికొడుకు తండ్రి విశ్వనాథం.

"విశ్వనాథంగారికి నచ్చితే మా అభ్యంతరం మేమి లేదన్నాడు"— సుబ్బరామయ్య.

"నియ్యాలవారు యిట్టపడ్డ తరువాత యింక ఆలస్యమెందుకు. యేదో కాస్త సమయం తీసుకుని ముందుసరి అనుకుంటే బాగుంటుంది" అని అన్నాడు కోటయ్య.

"తీసుకొస్తున్నారన్నయ్యా పక్కే, అమ్మాయిని తీసుకు పెళ్ళి వారిలోకి రమ్మను తల్లియిదులను" అన్నాడు సుబ్బరామయ్య శేషమ్మతో.

"మీయిడబ్బు యెక్కడపెట్టాళు" అని అడిగింది శేషమ్మ.

"యిందు కూ బీరువాలో పెట్టాను"— సుబ్బరామయ్య.

"వగ్గనట్టిపెట్టుకోండి వేళాయగా. చుట్టు యర్లుగుతుందా అంతేనా"— శేషమ్మ

"యింతో ఐదువేలు అధికంగానే ఉంటాలేవే" అని అన్నాడు సుబ్బరామయ్య.

"సరే అయితే మంచిదే" అని అన్నది శేషమ్మ.

"మా తల్లి స్వరూపు నిలంగా లక్ష్మీలా ఉంది" అని అన్నాడు ఆనందంతో కూతుర్ని జూసి గద్గద స్వరంతో సుబ్బరామయ్య.

"నాన్న యేమిటిది నాన్న" అంది కాంతం రాధతో తండ్రి కన్నీళ్ళు జూసి.

"ఆనంద బాష్పాలమ్మ" అని అన్నాడు కళ్లు తుడుచుకుంటు సుబ్బరామయ్య.

"మా బాధ నీకేమి తెలుస్తుంది లేమ్మ రెపు నీ బిడ్డలను అత్తగారింటికి కంపుతుంటే నీకు తెలుస్తుంది" అని అంది శేషమ్మ బాధగా,

"అన్నయ్యా" అంది కాంతం కన్నీళ్ళతో సుబ్బారావునిజూసి.

"చెల్లెమ్మ యేమిటి కన్నీళ్లు. నా తప్పుగాదు. చూడమ్మ నువ్వు పుట్టి నంటికి మెట్టినంటికి నేరు తేవాలమ్మ పది కాలాలపాటు చల్లగా కళ్లిల్లాలమ్మ" అని దీనంగాడు. లోపలి బాధను కనరాకుండ.

"అన్నయ్యా" అంది కాంతం దీనంగా.

"చెల్లెమ్మ రా అమ్మా! లగ్నవేళ యింది. అమ్మా యేమిటమ్మ నువ్వు గూడ అలా దుఃఖపడతావు నాన్న మీరిద్దరు చెల్లెమ్మను దీవించండి రండి" అని అన్నాడు సుబ్బారావు బాధపడే తల్లిదండ్రులను జూసి.

"పంతులుగోరు బుల్లెమ్మను తీసుకరమ్మంటున్నరమ్మ" అంది యింట్లోకి వచ్చి పనిమనిషి సుబ్బమ్మ.

"యేమిటట్లా, కాసి వ్యక పెద్దలంతా అలా నుంచున్నారు. చూస్తా తల్లిదండ్రులంటె కడుపు తీపితో బాధపడుతుంటే మీరూ చూస్తున్నారేం? సుబ్బమ్మ,యెంకమ్మ అమ్మాయిని తీసుకురండి. యేమిటబ్బాయి సుబ్బరామయ్య పిల్లవాడిలాగ యిదవుతావు. నువ్వు పూనుకో శేషమ్మ, సుబ్బారావు కావలసింది చూడు నాయనా" అని అంది ఓ పుల్లమ్మ.

"సుబ్బరామయ్యా పంతులుగారు తొందర పెడుతున్నారు లగ్నఘడియలు సమీపిస్తున్నవని" అని అంటు లోపలికి వచ్చాడు కోటయ్య.

"తీసుకొస్తున్నా మన్న య్యా అమ్మా కాంతం నడువమ్మ! సుబ్బమ్మ తీసుకపద" అని అన్నాడు సుబ్బరామయ్య.

"నాతల తిరుగుతుంది నాన్న కళ్లుకనిపించడంలేదు నాన్న నా..." అంటూ పెళ్ళికూతురు కాంతం పడిపోయింది.

"అమ్మా కాంతం యేమిటమ్మా అది యేమిటి నాతల్లి అలా పడిపోతుంది" అంటూ భయంగా కాంతం దగ్గరగా వెళ్ళాడు సుబ్బరామయ్య

"అయ్యయ్యో నాబిడ్డలా సురుగు కక్కుతుందేమిటి" అంటూ సుందెలు బాదుకుంది శేషమ్మ.

"చెల్లెమ్మ! చెల్లెమ్మ!" అని ఆత్రంగా పిలిచాడు సుబ్బారావు.

"పిల్లను పట్టుకొని నిలబడకా నేమి సుబ్బమ్మ ఆ మంచంమీద పండుకో బెట్టు" అని అంది పుల్లమ్మ

"యేమిటా గందరగోళం కోటయ్య బావ" అంటూ పెళ్ళి పందిళ్లోనుండి వచ్చాడు విశ్వనాథం.

"యేమిలేదు విశ్వనాథంగారు అమ్మాయి యేదో పలకటంలేదు" అని జవాబిచ్చాడు కోటయ్య.

"సుబ్బమ్మ రామన్నయేడి" అని అడిగాడు కోటయ్య.

"డాక్టరేకోసం అంపారయ్యా" అని అంది సుబ్బమ్మ.

"కోటయ్యా! యేమిటి చెయ్యడం" అనిఅడిగాడువిశ్వనాథంయేమితోచక

"కాస్త ఆగండి విశ్వనాథంగారు" అని అన్నాడు కోటయ్య ఆదోరణంగా.

"దారివ్వండమ్మ డాక్టరుగారొచ్చారు" అని అన్నాడు రామన్న

"చూడండి డాక్టరుగారు మా తల్లిని చూడండి" అని ఆత్రంగా అన్నాడు సుబ్బరామయ్య

"పర్వాలేదు గాబరా పడకండి సుబ్బరామయ్యగారు" అని అన్నాడు డాక్టరు.

* * *

"బావగారు మా పరువు మర్యాద నిలబెట్టండి. పీటలమీది పెళ్లి ఆగిందంటె యెంత అవమానమో యోచించండి ఆడపిల్ల కిట్లా పెళ్ళి ఆగిపోయిందంటె మళ్ళీ ఆ పిల్లకెట్లా పెళ్ళవుతుందో యోచించండి" అని అన్నాడు సవినయంగా సుబ్బరామయ్య.

"యేమిటండి మీరనేది? మా మూర్ఖుల అమ్మాయిని చేసుకొని మావాడిని జీవితంతా అఘోరించమంటారా? మీ పరువు మర్యాదకోసం మావాడి జీవితం నాశనం జేయ్యడం నాకిష్టంలేదు" అని అన్నాడు కటువుగా విశ్వనాథం.

"బావగారు అట్లా అనకండి! పెళ్ళితేస్తే వ్యాధిపుడుపుడ్డని చెప్పారుగా డాక్టరు" అని అన్నాడు బాధగా సుబ్బరామయ్య.

"పెళ్ళయితే వ్యాధి తుడుపుడ్డన్నాడు కాని వ్యాధి తుదిరితేనేగాని పెళ్ళిగాదు" అన్నాడు ఖండితంగా విశ్వనాథం.

"ఆ మాట అనకండి యిటువంటి పెళ్ళయితే, తగ్గిపోతరని చెప్పాడుగా అంతకు తగ్గకపోతే వేరే డాక్టరుకు చూపించుకొందాము మా బాధగూడ అర్థంజేసుకోండి" అని అన్నాడు జాలిగా సుబ్బరామయ్య.

"యెవరైనా పెళ్ళి జేసుకొనేది సుఖపడటానికిగాని రోగిష్టి వాళ్లతో యాతన పడటానికి గాదు. మాకు ఒక్కడు, వాడి క్షేమమే మాక్షేమం. వాడేదో చల్లగా ఉండి పదికాలాలు కాస్తే చూడాలని ఉన్నాము అటువంటివాడికి రోగిష్టిదాన్ని కట్టి యేమి పాముకోమంటారు" అని అన్నాడు విసుగ్గా విశ్వనాథం.

"అట్లాగంటే యేట్లానండి దాని కిదివరకెన్నాడు లేదు యీ మూర్ఖుల వ్యాధి. బంగారం లాంటిది మా తల్లి పిల్ల దాని మొఖమైనదా సి కనికరించండి" అన్నాడు ప్రాధేయపూర్వకంగా సుబ్బరామయ్య.

"యెప్పుడూ లేకపోయినా యిప్పుడుందిగదా! చూస్తుచూస్తు యెవడన్నా చుంటలో దూకుతాడు? మీఅమ్మాయి యెంత బంగారమంటివైనా మూర్ఖుల పిల్లేగదా!" అని అన్నాడు విశ్వనాథం.

"అన్నయ్య కాదనకన్నయ్య మా తల్లి జీవితాన్నిగూడ కాస్త ఆలోచించకయ్య! మా తల్లి యే పాపము యెరుగదు దాని కళ్ళల్లో పెట్టుకు పెంచాము కనికరించన్నయ్య" అని అంది శేషమ్మ అనునయంగా.

"యేమిటమ్మా మీ రనేది మీ మాటురుకోసం మావాడు బ్రతుకంతా అఘోరించాలా!" అని అన్నాడు విసుగ్గా విశ్వనాథం.

"బావగారు కావాలంటే మా ఆస్తిఅంతా యిస్తాము మా మానం కాపాడండి! మాతల్లి జీవితం నవ్వులపాలు చెయ్యకండి యిది చేతులుజారు కాళ్ళు" అని దీనంగా విశ్వనాథం చేతులు బట్టుకొన్నాడు సుబ్బరామయ్య.

"ఆస్తికోసం ఆశపడతామని యెప్పుడూ అనుకోకండి. ఆస్తికోసం పడి యీపెళ్లిచేస్తే లోకులేమంటారు. వీల్లేదు" అని ఖండితంగా జవాబిచ్చాడు విశ్వనాథం.

"మావగారు! మీరు మీ కొడుకు గురించే ఆలోచిస్తారుగాని ఆడపిల్లను గూర్చి ఆలోచించారా. మీకొడుక్కి నేను గాకపోతే మరొకరు. కాని పీటల మీది పెళ్ళి ఆగిపోతే ఆడపిల్లను యింకెవ్వరు చేసుకొంటారా! ఆ ఆడపిల్ల బ్రతుకేమిటో యోచించండి" అంది సవినయంగా కాంతం.

"....."

మీ పాదాలు పట్టుకొని వేడుకొంటాను నన్ను కనికరించండి నాజీవితం నాశనంజెయ్యకండి, బ్రతుకు నవ్వులపాలు జెయ్యకండి. మావగారు వినండి! స్త్రీ జీవితంలో మానోవాక్కాయ కర్మలచేత ఒక్కడినే పెళ్లాడుతుంది ఒకణికి మనసిచ్చి మరొకని పెళ్ళాడలేదు. నేను మనోవాక్కాయ కర్మలచేత మీ కొడుకునే భర్తగా స్వీకరించాను మీరు కాదంటే నా జీవితానికి యింతటితో మంగళం పాడవలసిందే" అని అన్నది కాంతం గద్గదస్వరంతో.

"... ... ..."

"మావయ్య! వ్యాధులుమానవులకు రాకయెరుకొస్తవి కచ్చితా తప్పకుండా వుంటవా" అని అన్నది దీనంగా కాంతం.

"అవన్నీ మాకనవసరమమ్మా" అని అన్నాడు కటువుగా విశ్వనాథం.

"పెళ్ళయిన తరువాత వస్తే యేమి దీనేవాళ్ళు మా వగారు" అని అన్నాడు సుబ్బారావు కోపాన్నంతా దిగమింగుతూ.

"మా ప్రాప్తం అనుకునేవాళ్లం"- విశ్వనాథం.

"న్యాయి! మీరన్న చెప్పండి మావయ్యతో. మనసిచ్చినదాన్ని కాల లాభమమ్మ విచారపడి యింకో సంబంధం చూసుకోవాలని గాని" అని అన్నాడు సుబ్బారావు.

"అన్నయ్యా అమాట అనకు నీ చెల్లెల్ని బ్రతికుండగా అమాట అనకు. నీ చెల్లెమ్మ ఒక్కళ్ళచే పెళ్ళాడింది వారు నిరాకరించారు నా జీవితం యింతటితో సమాప్తం. నాకధింతటితో ముగుస్తుంది" అని కాంతం తన్నే దుఃఖాన్ని ఆపుకొంటూ.

"అమ్మా అమాటనకు" అని అంత దీనంగా అన్నాడు.

* * *

మనో వ్యాధితో మంచమెక్కిన కాంతం మళ్ళీ లేవలేదు. మానవుల కష్టసుఖాలు తెలుసుకోలేని దానవులను వదలి మానవులను మానవులుగా భావించే మరో లోకానికి వెళ్ళింది.

* * *

"ఆడపిల్ల పెళ్ళిచెయ్యలేని అసమర్థుడి. నా తల్లిని పొట్టన పెట్టుకొన్న దుర్మార్గుణ్ణి, మా యమ్మను చేసే చేతులతో చంపుకున్న రాక్షసుణ్ణి మా యింటి మహాలక్ష్మి మాయమైంది. మాయమైంది" అంటు పెద్దెత్తిన వానిలా విలపించటం మొదలు పెట్టాడు సుబ్బరామయ్య.

"మీరూరుకోండి దొరగోరు మా తల్లి పుస్తెమంతురాలు చల్లగా యీ పాడులోకంనుండి దాటిపొయ్యింది ఆ పటం చూడండి. అది చూత్తుంటే మన బుల్లెమ్మ యింట్లో తిరుగుతున్నట్లేవుంది కళ్ళల్లో మెదుల్తుంది" అన్నాడు కళ్ళొత్తుకుంటు ఫోటో చూపిస్తూ రామన్న.

"మనమ్మ కనిపిస్తుందా రామన్న మన తల్లి కనిపిస్తుందా! యేది నా బిడ్డ వచ్చిందా యెక్కడ రామన్న యెక్కడయ్య యేది నా తల్లి నాకు కనుపించనేం! లేదు మా యమ్మ నన్నువదలి వెళ్ళింది" అంది కన్నీరు కారుస్తు శేషమ్మ.

"చూశావ చెల్లెమ్మ నీకోసం అమ్మ నాన్న యెంత బాధపడుతున్నారో చూశావ! వారికోసమైన నీవు జీవించి వుండకూడదా చెల్లెమ్మ! నిన్ను వీడి వుండలేని వాళ్ళని విడచి వెళ్ళావా!" అంటూ సుబ్బారావు కాంతం ఫోటో దగ్గర నిలబడి తన కన్నీళ్లతో కాంతం ఫోటోని కడిగాడు.

సుబ్బమ్మ కాంతం ప్రతిమకు పూలహారంవేసి నీరాజనం సమర్పించింది.



విజయవాడ పట్టణ సినిమా ఎగ్జిబిటర్ల ఎసోషియేషన్ ప్రథమ వార్షికోత్సవం మే నెల 28వ తేదీన లక్ష్మీటాకీస్‌లో జరిగిన సందర్భంలో, గాడ్లెక్ హోటల్‌నందు తీసిన ఫొటో.

రైల్వే అధికారులపై టికెట్ లేనిప్రయాణీకుల అఘాయిత్యం

కయూ, మే 30

కయు రైల్వేస్టేషనులో టికెట్ లేకుండా ప్రయాణంచేసేహక్కుందని రైల్వేటికెట్ కలెక్టర్లను పట్టుకొని కొట్టారు. ఒక టికెట్ కలెక్టరుకు మెదైన గాయాలు తగలడంవల్ల ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. టికెట్టులేని ఈ ప్రయాణీకులు మొత్తం 50 మంది స్టేషను గదిలో జొరబడి కుర్చీలు, బల్లలు విరగకొట్టారు. డబ్బుదోచుకొన్నారు. పోలీసులు వచ్చేలోగా అంతా పారిపోయారు ఇద్దరు మాత్రమే అరెస్టయ్యారు.

టీ వాడకం

ఇండియా టీబోర్డువారు తమ స్టాటిస్టిక్స్ బ్రాంచి ద్వారా భారతదేశంలో అనేక పట్టణములందు తమ టీ వుపయోగములు ఎలా అభివృద్ధి చెందుచున్నవో, వివిధ తరగతుల ప్రజలలో అది ఎలా వాడబడుతున్నదీ సర్వేదేయుటజరుగుచున్నది. గత మార్చిలో ఆంధ్రలోని చిత్తూరు, కేరళలో కొట్టాయం, ఉత్తర ప్రదేశ్‌లో కాశీలోను సర్వే చేసిన వివరాలు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖకు పంపారు.



దంతములు వచ్చుట
కడుపు నొప్పి
కడుపుబ్బరము
బిగతీయుట ?

వానికి

గ్రైమిక్స్

గ్రైప్ మిక్స్‌చర్ ఇవ్వండి

బిగతీయుట,
కడుపుబ్బరము,
కడుపు నొప్పులకు
గ్రైమిక్స్ మీ బిడ్డకు
శీఘ్ర ఉపశమనము
కలిగించును.
గ్రైమిక్స్ ఇచ్చి, మీ
బిడ్డను ఆరోగ్యముగాను,
ఆనందముగాను ఉంచండి.

గ్రైమిక్స్

గ్రైప్ మిక్స్‌చర్ ఇవ్వండి

మీ బిడ్డను ఆరోగ్యముగాసుంచుడు

NG3

ప్రతి గ్రైమిక్స్ గ్రైప్ మిక్చర్ సీసాతో అందమైన ఒక బొంబా ఉచితంగా యివ్వబడును.